




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, డిసెంబరు 22, 2023 పేజీలు 7




## సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయండి

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి
- ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్ ను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం
- సింగరేణి చైర్మన్ అండ్ ఎండి కు భట్టి విక్రమార్క ఆదేశాలు
- సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి


2లో..

- లేకపోతే పర్మిషన్ రాదు అని బెదిరింపులు
- ఇసుక ఇంటికి రావాలన్న చేతులు తడపాల్సిందే
- ఫోన్ పే,గూగుల్ పే ద్వారా చెల్లింపులు
- ఆమడ దూరంలో లబ్ధిదారులు అధికారుల నిర్లక్ష్యమే

# లంచం ఇస్తేనే ఇసుక పర్మిషన్

సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) ఉద్యోగులు, అధికారులను పెంచిపోసిస్తున్న 'అ" వ్యక్తి. గత 10 ఎళ్ళుగా తెలంగాణ వ్యాప్తంగా బ్రోకర్లను పెంచి పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు.కొంతమంది బ్రోకర్లతో కొంత మంది అధికారుల జీవితం (నెల జీతం పక్కన పెట్టినా)మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది.రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో అతనో అధికారుల విదేయుడు. అతను ఎది చెబితే అది క్షణాల్లో చేసేస్తారు ముస్తాబాద్ ఎమ్మార్వో కార్యలయంలోని పలు సెక్షన్ అధికారులు.ఈయన "పతారా" ఎంతంటే మండలంలోని అతని గ్రామంలో ఇసుక ట్రాక్టర్లు నడవాలంటే ,అన్నకు ముడుపులు ఇవ్వాల్సిందే. అతను ఎవరో కాదు ముస్తాబాద్ మండలం గ్రామమైన తుర్కపల్లికి చెందిన ఒక వ్యక్తి. ఓ ట్రాక్టర్ యజమాని,ఈయనకు ముస్తాబాద్ మండలం కార్యాలయంలో జూనియర్ అసిస్టంట్ గా 7 ఏళ్ళు

మిగతా 2లో..






## అంతర్గత ఫిర్యాదు కమిటీలను బలోపేతం చేయండి

**సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారికి సత్వర న్యాయం**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): పనిచేసే చోట మహిళలపై వేధింపులు పూర్తిగా నిరోధించేందుకు జిల్లాలో అంతరగత ఫిర్యాదు కమిటీలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సమన్వయ సమావేశాన్ని బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిసిలను బలోపేతం

మిగతా 2లో..

మెరుగైన వైద్య సేవలు అందించడమే

## ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**రుద్రవరంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ**



వేములవాడ, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో బుధవారం నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు వైద్యరంగానికి

మిగతా 2లో..

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారికి ఆదుకుంటాం

- బాధితులకు భోజనం, తాత్కాలిక నివాసం ఏర్పాట్లు
- అవకాశం ఉన్నచోట నివాస సదుపాయం కల్పిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్ ఆదర్శనగర్ అగ్ని ప్రమాద ఘటన స్థల పరిశీలించిన

2లో..



# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయండి

గోదావరిఖని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి చైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి,సం క్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర రేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరి మితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఎలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి పై ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుం బాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతా మని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని,త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుం టామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరిం చారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఈ నెల 26 న ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సింగరేణి అధికారులను ఆదేశిం చారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మిం చతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షే మం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసి ద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించే దుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభిం చడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించా లని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని సంస్థ చైర్మన్ అండ్ ఎండీ వెల్లడించారు.డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైద రాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వ హించారు. వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్స నల్) ఎన్.వి.కె.శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

## లంచం ఇస్తేనే ఇసుక పర్మిషన్

మొదటిపేజీ తరువాయి..

నుండి ఒకే చోట విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి! స్నేహ హస్తం కూడ ఉందనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఇక్కడికి పోస్టింగ్ పై వచ్చే ఎమ్మార్వో నాకు చుట్టాలవుతారు అని ప్రజలకు చెప్తూ అన్ని తానేనని నమ్మిస్తూ అందినకాడికి దోచి పెట్టడం అతని ఆనవాయితీ . అలాగే ఆ వ్యక్తి అండదండలతో ఇసుక ట్రిప్ పై అదనంగా 200 వసూల్ చేస్తారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్క ట్రిప్పుకు డి.డి 300,కాగా ఎమ్మార్వో ఆఫీసు అధికారులు అనుమతులు ఇచ్చేవి 2ట్రిప్పులు. అంటే ముస్తాబాద్ కార్యాలయంలో చెల్లించాల్సినవి 600 ఉండగా మధ్యవర్తి 1000/-రూ వసూల్ చేస్తున్నట్లు తెలియవచ్చింది వాగులో కూడా డబ్బులు చెల్లించి అదనంగా ట్రిప్పులను కొట్టి స్తారని తెలిసింది. ట్రాక్టర్ యజమానులు టోకేన్లు పొందాలంటే న... ఉండాల్సిందే! లేదంటే ఇసుక ట్రిప్ లకు అనుమతులు రావని మండలంలో చర్చ జరుగుతోంది. ఇతనికి ఇంత 'పతారా' ఉందంటే అక్షరాల అవినీతి అధికారులేనని అతని గ్రామంలోని ప్రజల అభిప్రాయం. ప్రజల పన్నుల ద్వారా వేతనాలు పొందుతూ,ప్రజలకు సేవలు అందించడానికి నియ మించబడ్డ అధికారులు,ఉద్యోగులు ఇలా మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని కొడుకుల..కొడుకులకు సరిపడ సంపాది స్తుంటే...అధికారులకు,మధ్యవర్తులకు లంచాలు ఇచ్చుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతకంటే ముందు అదే కార్యాలయంలో విధులు నిర్వహించి స్వంత గ్రామంలో మంచి ఇల్లు కట్టుకొని ఫోన్ పే,గూగుల్ పే చేస్తే ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్ళకుండానే రాసేవారని అధికా రుల అండదండలతో అనుకున్న చోటుకి బదిలీ తనకి అను కులమైన పని మాత్రమే చేసేవాడు.ఇప్పుడతను పదోన్నతి పొంది జిల్లా కేంద్రానికి వెళ్ళాడని సమాచారం.ఈ విషయంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటపడతా యని కోరుతుంది. మరి అధికారులు స్పందిస్తారా...? లేదా తోటి ఉద్యోగిని కాపాడుకుంటారా వేచి చూడాలి. ఇకైనా డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేసి మధ్యవర్తిత్వం లేకుండా ప్రజలకు చేరువలో ఉండాలని మండల ప్రజలు అంటున్నారు. ఇకపైన ఇలాంటివి పునరావృతం కాకుండా చూసే బాధ్యత కూడా ఉందని మండల ప్రజలు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రాధాన్యమిస్తున్నదన్నారు. హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుతో ప్రతీ పల్లెలో ప్రజల చెంతకే వైద్యం చేరుతోందని, దీని వలన ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చుపెట్టే భారం ప్రజలకు తగ్గుతుందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు.

# అంతర్గత ఫిర్యాదు కమిటీలను బలోపేతం చేయండి

మొదటిపేజీ తరువాయి..

చేయాలన్నారు. మహిళలపై వేధింపుల నిరోధక చట్టాలు, కమిటీల ఏర్పాటుపై అందరికీ తెలిసేలా పని ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని మహిళ, శిశు సంక్షేమ శాఖను ఆదేశించారు. ఈ మేరకు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు. 8 మండలాలకు ఒక జెండర్ స్పెషలిస్టును నోడల్ అధికారిగా నియమించాలని తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సహకారంతో మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డి.హెచ్.ఇ.డబ్ల్యు సిబ్బందిని ఆదేశించారు. లైంగిక వేధింపుల నిరోధానికి త్వరలో అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికా రిని ఆదేశించారు.

**సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారికి సత్వర న్యాయం**

సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన బాధిత మహిళలకు సత్వర న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశించారు. గృహహింస నిరోధక చట్టం ప్రకారం బాధిత మహిళలకు రావాల్సిన పరిహారాన్ని త్వరగా అందించాలని సఖి అడ్మిన్ ను ఆదేశించారు. ఇప్పటివ రకు నమోదు చేసిన డి.ఐ.ఆర్లను తమకు సమర్పించా లన్నారు. సఖి కేంద్రంలో మహిళా సాధికారతను ప్రతి బింబించే పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. సఖి సేవలపై మహిళలు యువతలకు విస్తృతంగా అవ గాహన కల్పించాలని సూచించారు. ఆపద సమయంలో వీటి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. సఖి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక మంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, మెప్మా పిడి రవీందర్, డిఈఓ జనార్దన్‌రావు, డిఎంహెచ్ఓ సుజాత, సఖి అడ్మిన్ లక్ష్మి , డిహెచ్ఈడబ్ల్యు కో ఆర్డినేటర్ శ్రీలత, షీటీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత, అడ్వకేట్ తనుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారికి ఆదుకుంటాం

కరీంనగర్, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఆద ర్శనగర్ అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం తీవ్ర స్థాయిలో జరిగిందని, ఈ ఘటనలో నష్టపోయిన వారంతా నిరుపేదలు, రోజువారి కూలీలే కావడం బాధకరమన్నారు. సమ్మక్క జాతరకు మేడారం పోయినందువల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, భగవంతుడే వారిని కాపాడారని అన్నారు. నష్ట బాధితు లకు కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. భోజనం ,తాత్కాలిక నివాసం ఏర్పాట్లు చేశామనీ, పార్టీ తరపున నిత్యవసరాలు, వంట పాత్రలు అందజేస్తామన్నారు. రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం ఉన్నచోట నివాస సదుపాయం కల్పి స్తామని తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు గొప్పగా చెప్పుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి నాణ్యత లోపంతో ఉన్నాయని, వాటిని పేదలకు కేటాయించడానికి సమయం పడుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రికవరీ చేసి నిరుపేదలకు అందజేస్తామని పేర్కొన్నారు. త్వరలో నియోజకవ ర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేసే కార్యాచరణ ప్రారంభిస్తున్నాం అని అన్నారు. నష్టపోయిన 17 కుటుంబాలకు మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోకరావు తన వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం వెంట పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు స్థానిక నాయకులు నడిపెల్లి అశోక్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి, కుర్రపోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, బసవరాజు శంకర్, మహమ్మద్ అమేర్ తదితరులు ఉన్నారు.



## చదువుతూనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్**

కోనరావుపేట ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యా ర్థులకు టాలెంట్ టెస్ట్ ను బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుండి పదవ తరగతి విద్యా ర్థులకు అవగాహన కోసం వారిలో వున్న నైపుణ్యత వెలికి తీయడానికి ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని,అదే విధంగా చదివిన చదువు మార్కుల కోసమే కాకుండా సమాజ మార్పు కోసం చదవాలని,విద్యార్థులు తెచ్చుకునే అతి తక్కువ మార్కులు కూడా ఏదో ఒక రూపంగా సమాజానికి ఉపయోగపడాలనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుద్దాల మాజీ ఉపసర్పంచ్ ఎర్రవెల్లి నాగరాజు పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ ఎర్రవెల్లి విజయ్, భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న ఎస్ ఐ కిరణ్ కుమార్



మల్లాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) మల్లాపూర్ మండలంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇసుక ట్రాక్టర్లను చాక చక్యంగా పట్టుకొని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# 500కే గ్యాస్ సిలిండర్

**మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన**

మంథని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు విద్యుత్‌పై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన చేశారు.ఈ రెండు పథకాలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు.అందుకు సంబంధించిన కసరత్తు జరుగుతోందని త్వరలోనే పథకాలు అమలు చేయ నున్నట్లు వెల్లడించారు.త్వరలోనే రెండు గ్యారంటీలు అమలు అందుకు కసరత్త తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచారు. తాజాగా మరో రెండు గ్యారంటీల అమలకు రెడీ అయ్యారు. ఈ మేరకు రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించారు. తాజాగా ఈ పథకాల అమలుపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కీలక అప్డేట్ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించేవారి నుంచి ఛార్జీలు వసూలు చేయబోమని చెప్పారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500 రాయితీ ఇస్తామని అన్నారు. అందుకు సంబంధిన కసరత్తు జరుగుతోందని త్వరలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారు.


## సమాచార హక్కు చట్టం జిల్లా ఉపాధ్యక్షునిగా రాగం రమేష్



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామానికి చెందిన రాగం రమేష్ న్యాయవాదిని జగిత్యాల పట్టణంలోని గంజ్ స్ట్రీట్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్య వేదిక జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా రాగం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోని జిల్లా అధ్యక్షుడు జువ్వాజి రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం ఫిబ్రవరి 21 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తానని సంక్షేమ పథకాలలో జరిగే అవినీతిని సమాచార హక్కు చట్టం ద్వారా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నా నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి బాలక్రిష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎన్నామనేని శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

కొడిమ్యాల,ఫిబ్రవరి 21,(ప్రజాజ్యోతి):క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ అన్నారు.టిబి ముక్త్ పంచాయితీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్రావు పేట గ్రామంలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లోని రికార్డులను పరిశీలించారు.తదనంతరం మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు జిల్లాలోని క్షేత్ర స్థాయిలో రికార్డులని పరిశీలించి 8 గ్రామాలను ఎంపిక చేశామని,అందులో భాగంగా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేట గ్రామాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించినట్లు పేర్కొన్నారు.ప్రతిపాదనలను జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి పంపిస్తామని,ఎంపికైనా గ్రామాల కు అవార్డులు అందిస్తామని,క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్,ఎంసీడీ ప్రోగ్రాం అధికారి సమియోద్దీన్, మండల వైద్యాధికారి పరమేశ్వరి, డిపిపిఎం హరీష్,సి హెచ్ ఓ రాజశేఖర్,సూపర్వైజర్లు శ్రీనివాస్, మన్మోహన్,స్పెషల్ ఆఫీసర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గుడిలేని వనదేవతల జన జాతర మేడారం

**మేడారం జాతర ప్రారంభం**
**తండోపతండాలుగా తరలి వెళ్తున్న జనం**
**దారులన్నీ మేడారం వైపే**

మంథని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజ జాతర మేడారం క్షేత్రం జనంతో కిక్కిరిసి పోయింది. మేడారం కుంభమేళాను తలపిస్తోంది. మాఘ శుద్ధ పున్నమి వెన్నెల్లో దోరగొడ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజులు కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవతలు బుధవారం గద్దెలపై కొలువుదీరారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్క బయలుదేరే ఘడియలు అసన్నమవుతున్నాయి. ఇప్పుడు అన్ని దారులు మేడారం వైపే దారి తీస్తున్నాయి.
వనం జనంతో నిండిపోతోంది.బుదవారం నుంచి మేడారం జాతర ప్రారంభమయింది. మేడారం జనగుదారంగా మారి పోయింది. భక్త కోటి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే మాఘ శుద్ధ మంచి ఘడియలు వచ్చేశాయి. ఆదివాసీ ఆచార సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే మహా జాతర కోసం మేడారం ముస్తాబయింది.ఈ నెల 21 నుంచి 24 వరకు జాతర నిర్వహి



స్తున్నారు. ఇక గురువారం సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు. శుక్రవారం దేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం దేవతలు వన ప్రవేశం చేస్తారు. ఈ నాలుగు రోజులు మేడారం జనారణ్యంగా మారిపోతుంది. సమ్మక్క, సారలమ్మ ఆగమనంతో మొదలుకొని దేవతలను గద్దెల వద్ద ప్రతిష్ఠించడం, వన దేవతల పూజలు, వన ప్రవేశం వంటి ఘట్టాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతాయి.

**మంథని నుంచి 177 ఆర్టీసీ బస్సులు**

మేడారం ఎమ్మెల్యే భక్తుల కోసం మంథని ఆర్టీసీ డిపో నుంచి 177 ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారు ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో మేడారం ఎమ్మెల్యే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. క్యూలైన్లు, టెంట్లు, టికెట్ కౌంటర్లు, అన్న ప్రసాదం, త్రాగునీరు, వైద్య శిబిరం తదితర సౌకర్యాలు కల్పించారు.

**మహిళలకు ఉచిత ప్రయాణం**

మేడారం వెళ్లే మహిళ భక్తులకు ఆడపిల్లలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించింది పురుషులకు మంథని నుంచి మేడారం వరకు రూ.320 పిల్లలకు రూ.180 టికెట్ ధర నిర్ణయించారు.

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం**

మంత్రి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మేడారం వెళ్లే భక్తులకు బుధవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 :30 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు కోరారు.

# షబే బరాత్ కు సకల సౌకర్యాలు కల్పించండి

**ఇఫ్తార్ వేళల్లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి మినహాయించండి**
**ఫుట్ పాత్, చిరు వ్యాపారులు, హోటళ్లు, హలీస్ స్టాల్స్, కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయల షాపులకు మినహాయింపు కల్పించండి**
**జిల్లా కలెక్టర్ కు, పోలీస్ కమిషనర్ కు, మేయర్ కు, మున్సిపల్ కమిషనర్ కు, విద్యుత్ ఎస్ఈకి ఎంఐఎం నేతల వినతి పత్రం**

కరీంనగర్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి పవిత్ర షాబాన్ మాసం సందర్భంగా ఈనెల 25న నిర్వహించుకునే షబే బరాత్ జాగ్నేకి రాత్ జాగారం కు సంబంధించి, ముస్లిం స్మశానవాటికలలో వద్ద ఏర్పాట్లు చేయాలని, మార్చ్ 11 నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, అధికారులు చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు పోలీస్ కమిషనర్ కు, మేయర్ యాదగిరి సునీల్ రావుకు, నగరపాలక సంస్థ కమిషనర్ కు జిల్లా ట్రాన్స్కో ఎన్పిడీసీఎల్ ఎస్ఈలకు బుధవారం వినతిపత్రాలు అందజేశారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మేయర్ సునీల్ రావు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ నెలలో నగరంలో ముస్లిం కాలనీల్లో, మస్జిద్ లలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుల వద్ద నీటి టాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు. నగరంలో మసీదుల వద్ద అదనపు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజి లను శుభ్రపరచాలని, మస్జిద్ లలో పనిచేస్తున్న ఇమామ్ లకు , మౌజన్ లకు జీతాలు రిలీజ్ చేయాలన్నారు. రంజాన్ నెల కోసం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విధంగా అన్ని మున్సిపల్ ఏరియాలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. దింతో పాటు నగరంలో కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయలు, హోటల్స్, హరీస్ స్టాల్స్ లకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని , ఫుట్ పాత్ ల వద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు.. పోలీస్ కమిషనర్ కు నగరపాలక సంస్థ కమిషనర్కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. వేసవికాలం దృష్ట్యా రంజాన్ నెలలో నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద లైటింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.. చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టాలని చెత్త సేకరణ ఆటోలు పూర్తిగా అన్ని కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మేయర్ లు మాట్లాడుతూ రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు. మసీదుల వద్ద శామియానాలు , వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ నెలకు సంబంధించి ఏర్పాట్లపై త్వరలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. అన్ని కాలనిల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని



సూచించారు.. మంచినీటి ట్యాంకర్లు అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు..ఓవర్ లోడ్ పడినప్పుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అదనంగా ఉంచడంతో పాటు మొబైల్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.. అదనపు శానిటేషన్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.. ఎంఐఎం నేతలు కోరిన విధంగా రంజాన్ మాసం సందర్భంగా షాపులు 24 గంటలు నడుపుకోవడాన్ని పరిశీలించాలన్నారు.. ఫుట్ పాత్ ల పై ఉండే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రంజాన్ నెలలో ఇఫ్తార్ తో పాటు సహార్ సమయాల్లో తనిఖిల పేరుతొ ఇబ్బందులు కలిగించద్దని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని పోలీసు కమిషనర్ కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మరియు డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎమ్ఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్ అఖిల్ ఫిరోజ్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

**తహసిల్దార్ జాహిద్ పాషా**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 20 సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతర కమిటీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ జాహిద్ పాషా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి పెద్ద రాతు పల్లి మీర్జంపేట్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను తహసిల్దార్ జాహిద్ పాషాతో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున జాతర



ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా ఉండాలని తహసిల్దార్ వైద్య సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు ఓరుగంటి కొమురయ్య గౌడ్ శ్రీపతి మొగిలయ్య గౌడ్ మాదాసి సతీష్ తాండ్ర సురేష్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి**

చిగురుమామిడి: ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఒత్తిడికి గురి కాకుండా పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువు ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చాన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్,ఎంపీడీఓ బాసం మధుసూదన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల కోసం రిపేర్ పనులు ప్రారంభించిన మున్సిపల్ మిషన్ భగీరథ సార్లూ



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి) :మెట్ పల్లి పట్టణం ఇంద్రనగర్ మూడో వార్డులో దాదాపు పది రోజుల నుండి నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు బుధవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మిషన్ భగీరథ అధికారులు, వచ్చి రిపేరులో ఉన్న పైప్ లైన్ పనులను జెసిబి ద్వారా తొలగించి రిపేరు లో ఉన్న పైపులైను పనులను ప్రారంభించారుమున్సిపల్ అధికారులకు సిబ్బందికి మిషన్ భగీరథ అధికారులకు సిబ్బందికి  మీడియా మిత్రులందరికీ కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు  ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది నర్సయ్య, చారి, గోరుమంతుల సురేందర్,బర్ల శ్రీనివాస్, బర్ల బద్రి , బాబు,లతో పాటు కాలనీవాసులున్నారు.

## శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు



సిరిసిల్ల, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ గల శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం 33వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పద్మ బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు, ధ్వజారోహణము, అష్టోత్తర శతనామావళి పూజలు, మహాయజ్ఞము, శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో భాగంగా భక్తులు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. ఈ వేడుకల్లో వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ-పూర్ణచందర్, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ఆడేపు రవీందర్, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, మాజీ కౌన్సిలర్ రాపెల్లి లక్ష్మి-దేవదాస్, ఆలయ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్, ఉపాధ్యక్షులు కోడం అమర్, పత్తిపాక వేణు గోపాల్, కోమాకుల ఆంజనేయులు, పంతం రవి, యేముల నారాయణ, అంకారపు జ్ఞానోభ, వావిలాల ఆనందం, మ్యాన రాంప్రసాద్, ఆంకారపు కృష్ణహరి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అవినీతి, వసూళ్లకు కేరాఫ్ కరీంనగర్ ను మార్చారు

- **కళంకిత కార్పొరేటర్లను బిఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేయట్లేదు**
- **సర్పంచ్లను మభ్యపెడుతున్న ఎంపీ బండి సంజయ్**
- **జమ్మికుంటలో దాడిచేసిన కౌన్సిలర్ కాంగ్రెస్ లో చేరి నెలరోజులే అయింది**
- **మంత్రి ఆదేశాలతో కౌన్సిలర్ కు తక్షణమే షోకాజ్ జారీ చేశాం**
- **జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**




కరీంనగర్, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): కళకళలాడే కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ పుణ్యమాని, అవినీతి, అక్రమాలకు నిలయంగా, కరప్షన్ కలెక్షన్ కు కేరాఫ్ గా మారిందని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2014 నుంచి నిన్నటి వరకు జరిగిన భూమాఫియా, ఇసుక మాఫియా, గ్రానైట్ మాఫియా, గుట్కా మాఫియా, మట్కా మాఫియా, జట్కా మాఫియా నడిపింది బిఆర్ఎస్ నేతలేనని అన్నారు. వీరందరూ నేరుగా ఇంటి నుండి జైలు బాట పట్టారని జైలుకు వెళ్లి వస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే మాజీ మంత్రి గంగుల కమలాకర్ మొదలుకొని జంగిలి వరకు తక్షణమే టిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ పాపాలలో మంత్రి గంగుల ప్రమేయమే లేకుంటే గంగుల అనుచరులందరూ జైలుకు ఎందుకు వెళుతున్నారని, నిందితులుగా ఎందుకు మారుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఈ పాపాలకు అడ్డుకట్ట వేసి ఉంటే నేడు ఈ పరిణామాలు పునరావృతం అయ్యేవా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంది కాబట్టే నిన్న జమ్మికుంటలో జరిగిన దాడి ఘటనలో విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు దాడి చేసిన కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన కౌన్సిలర్ కు తక్షణమే శోకాజు నోటీసు జారీ చేశామని అన్నారు. సదరు కౌన్సిలర్ సరైన వివరణ ఇవ్వకుంటే పై చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనల్లో ఏ నాయకుడు కరీంనగర్ నుంచి జైలుకు వెళ్లలేదని గుర్తు చేశారు. ఇటీవలే జమ్మికుంటకు చెందిన ఓ నాయకుడితో కలిసి దాడి చేసిన  కౌన్సిలర్ కాంగ్రెస్లో చేరి నెల రోజులే అయిందని అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇలాంటి దాడుల సంస్కృతిని చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్లో ఇలాంటి సాంప్రదాయానికి తావు లేదని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు చేసిన పెద్ద పెద్ద దందాలను వదిలిపెట్టి జమ్మికుంటలో కౌన్సిలర్ దాడి అంశాన్ని భూతద్దంలో పెట్టి చూడటం టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సిగ్గుచేటన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ను సైతం అరెస్టు చేయాలని. నకిలీ డాక్యుమెంట్ పత్రాలతో ముస్లింలకు సంబంధించిన పవిత్రమైన వక్ఫ్ బోర్డు ల్యాండ్ ను కబ్జా చేసిన నీచ చరిత్ర అని గంగుల కమలాకర్ పై వక్ఫ్ బోర్డు అంశంలో సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. తాము చేసినవన్నీ సక్రమం, ఇతరులు చేస్తే అక్రమం అని అనడం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. బండి సంజయ్ మాయ మాటలతో సర్పంచ్లను మోసం చేసుకున్నారని బండి సంజయ్ మాటలు విని సర్పంచులు మోసపోకూడదని చెప్పారు. బిజెపి, బీఆర్ఎస్ ఒకటేనని మరోసారి తేటతెల్లమవుతుందని, బిజెపి, టిఆర్ఎస్ మోసాల చరిత్రతో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్ర కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామడి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ఎండి ఆమీర్ తదితరులు ఉన్నారు.

# దుబాయ్ లో శిక్ష అనుభవిస్తున్న జిల్లా వాసులకు విముక్తి

**విడుదల చేసిన దుబాయ్ కోర్టు స్వదేశానికి రావడంతో కుటుంబ సభ్యుల్ని చూసి  భావోద్వేగం**





సిరిసిల్ల, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): 18 ఏళ్ల తర్వాత తెలంగాణ వాసులకు విముక్తి లభించింది. దుబాయిలో శిక్ష అనుభవిస్తున్న ఐదుగురు తెలంగాణ వాసులు ఎట్టకేలకు స్వదేశానికి తిరిగి వచ్చారు. హత్య కేసులో దుబాయిలో సిరిసిల్ల వాసులకు 18 ఏళ్లుగా జైలు శిక్ష పడింది. నేపాల్ కు చెందిన వాచ్మెన్ బహదూర్ సింగ్ హత్య కేసులో దుబాయ్ ప్రభుత్వం శిక్ష విధించింది. తొలుత 10 ఏళ్లు ఆ తర్వాత 25 ఏళ్లు జైలు శిక్షను దుబాయ్ కోర్టు పెంచింది. నేపాల్ వెళ్లి హతుని కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షల పరిహారాన్ని మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్వయంగా డబ్బులు చెల్లించి క్షమాభిక్ష పత్రాన్ని కేటీఆర్ రాయించారు. మారిన నిబంధనలతో ఖైదీల విడుదలకు దుబాయ్ కోర్టు అంగీకరించలేదు. అనారోగ్య కారణాలు చూపుతూ న్యాయవాది మరోసారి విడుదలకు ఎక్కించారు. అనారోగ్య కారణాలు అంగీకరించి, ఐదేళ్ల ముందే దుబాయ్ కోర్టు ఐదుగురిని విడుదల చేసింది. దీంతో దుబాయ్ నుంచి హైదరాబాద్కు సిరిసిల్ల, రుద్రంగి, కోనరావుపేట వాసులు చేరుకున్నారు. 18 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యులను కలుసుకోవడంతో వారంతా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

# ఖని లో వనదేవతల జాతర ప్రారంభం

**ప్రత్యేక పూజలు చేసిన రామగుండం ఎమ్మెల్యే**

**ఎత్తు బంగారం తో మొక్కులు చెల్లించుకున్న రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)గోదావరిఖని గోదావరి నది తీరం లో  సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర ప్రారంభమైంది.బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరను ప్రాంభించారు.అమ్మవార్లను దర్శించుకుని  నిలువెత్తు బంగారం తో మొక్కులు తీర్చుకున్నారు.అమ్మవారికి సమర్పించిన అనంతరం  భక్తులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు ప్రసాదించాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర  చాలా ఆధ్యాత్మికమైన జాతర అన్నారు. సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాత ఆశీర్వచనాలు తీసుకోవడమేనన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు, కమిటీ వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నానని, భక్తులకు ఏవైనా ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. డీసీపీ చేతన నేతృత్వంలో ఏసిపి రమేష్, సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో  దేవాదాయ శాఖ ఈ ఓ కాంతా రెడ్డి కార్పొరేటర్లు,జాతర కమిటీ చైర్మన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు,పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తా

**మండల ప్రజల రుణం తీర్చుకుంటా...**

**పలు గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..**



మల్లాపూర్ ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి) : నిరుపేదల అభ్యున్నతికి అన్ని విధాలుగా శ్రమిస్తానని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మల్లాపూర్ మండలంలోని అడవి రేగుంట గ్రామంలో నలుగురికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండల ప్రజలు తనను ఎంతగానో ఆదరించి గెలిపించరని మండల ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనకు తెలిపినట్లైతే అన్ని విధాలుగా తోడుంటానని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడవి రేగుంట మాజీ సర్పంచ్ రంగురామ గౌడ్ ఎమ్మెల్యే సంజయ్ ని ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని ముత్యంపేట్, రాఘవపేట్, కుస్తాపూర్ రత్నాపూర్, మొగిలిపేట, వేంపల్లి, వెంకటరావుపేట, గొర్రెపల్లి, వాల్గొండ, గుండంపల్లి, రాఘవపేట గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కే. ఆదిరెడ్డి, కాటిపల్లి నారాయణ, సురకంటి తిరుపతి, మల్లేష్ లతోపాటు ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు పలు అంశాల పైన అవగాహన

**పాల్గొన్న మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లోని టీఎస్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాల పైన మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ అవగాహన కల్పించారు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ర్యాగింగ్ వాటి పరిణామాలు, గంజాయి- డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు వాటి నిర్మూలన, డయల్ 100, రోడ్ సేఫ్టీ, షీ టీం, సైబర్ క్రైమ్ మోసాల పైన, క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగారంగా వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**హాజరైన ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు**



బీరుపూర్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలంలో కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున సాయంత్రం స్వామి వారి కళ్యాణం అంగారంగా వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు పసుపు కుంకుమలు పువ్వులు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, జడ్పీటిసి పాత పద్మరమేష్, వైస్ ఎంపీపీ భలుమూరి లక్ష్మణ్ రావు, దేవస్థానం చైర్మన్ ఎనుగంటి సామ్రాట్, ఈవో సంకటాల శ్రీనివాస్, ఎంపీటీసీలు అడెపు మల్లీశ్వరితిరుపతి, రంగు లక్ష్మణ్, చేరుపూరి శుభాష్, ధర్మకర్తలు చిర్నేని మల్లేశం, బదినపల్లి కాంత, అర్చకులు మధు, సంతోష్, భక్తులు మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్లే భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ

**ప్రారంభించిన ఆర్డీఓ హనుమ నాయక్**



మంథని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) మంథని పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమాన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని మేడారం వెళ్లే భక్తులకు సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపిపి కొండా శంకర్, మంథని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐల ప్రసాద్, గోటికారి కిషన్ జి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించి చక్కటి భవిష్యత్తును పెంపొందించుకోవాలి

**మల్లాపూర్ ఎస్ ఐ కిరణ్ కుమార్**

మల్లాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :విద్యార్థులు చదువులో రాణించి చక్కటి భవిష్యత్తును పెంపొందించుకోవడంతోపాటు చదువుకున్న కళాశాలకు నమ్ముకున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని మల్లాపూర్ మండల ఎస్ ఐ కిరణ్ కుమార్ అన్నారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ లో క్రీడా ,సాంస్కృతిక ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లాపూర్ ఎస్ ఐ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడారు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి



భవిష్యత్తు కొరకు కష్టపడాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని మంచి స్థానంలో చూసేందుకు కళాశాలకు పంపిస్తున్నారు వారి ఆశను అడియాశ చేయకుండా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తులో మీరు ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. చెడు వ్యసనాలకు పాల్పడితే మీ భవిష్యత్తును మీరే పాడు చేసుకున్నట్టు అవుతుందని ఈ సందర్భంగా వారికి హితవు చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం ఏ కాలికి మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై అందరికీ మంచి పేరు తేవాలని, ప్రతి విద్యార్థి చదువులో కష్టపడి చదవడం కాకుండా ఇష్టపడి చదువుతూ భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీమతి అండ్ ప్రమీల ఏ రాజేందర్ ఏ శ్రీనివాస్ బి రాజేశం ఏ నరేష్ పి మహేష్ ఆ రజిని పి శ్రీనివాస్ సిహెచ్ లక్ష్మణ్ ఏ రాజశ్రీ, జూనియర్ అసిస్టెంట్లు ఏ రాజన్ ఎస్ మల్లీశ్వరి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సతీష్



చిగురుమామిడి: ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారుపల్లి కరుణ-తిరుపతి గౌడ్ కూతురు రోషిణి - ప్రశాంత్ గౌడ్ ల వివాహానికి బుధవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి (న్యాయవాది) బెజ్జంకి రాంబాబు, కోతుల దాడిలో కాలు విరుగగా వారి ఇంటికి వెళ్లి రాంబాబును పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య,ప్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, కత్తుల రమేష్ యాదవ్, అన్నాడి మల్లిఖార్జున రెడ్డి, సాంబారి కొమురయ్య, రాజేశ్వర్ రెడ్డి, మిట్టపల్లి మల్లేశం, సంపత్ రెడ్డి, కర్వేద మహేందర్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ లీజుదారులతో సమావేశం

**పెద్దపల్లి ఆర్డీఓ సి.హెచ్. మధుమోహన్**

పెద్దపల్లి, ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -21:పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ఆధ్వర్యంలో ఉన్న 26 షాప్ లతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్ లీజు దారులతో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్.మధు మోహన్ బుధవారం కళాశాలలో రివ్యూ నిర్వహించారు. 2024 మార్చి 31తో షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న 26 షాపులకు లీజు గడువు ముగుస్తున్న నేపథ్యంలో, లీజుకొనసాగింపు, అద్దె చెల్లింపు, తదితర అంశాలపై లీజుదారులతో నిర్వహించిన సమావేశంలో చర్చించడం జరిగింది. త్వరలోనే



26 షాపుల లీజుపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, 17 మంది షాప్ లీజుదారులు, లెక్చరర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళా వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలుగా గజ్జెల వినోద

కరీంనగర్, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): తెలంగాణ కళా వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలుగా నగునూరు గ్రామానికి చెందిన తెలంగాణ ధూమ్ ధామ్ కళాకారిణి గజ్జెల వినోదను నియమించినట్లు నకిరేకంటి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గజ్జల వినోద మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా చక్రాల రఘు ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. గత పాలకులు కళాకారులను విస్మరించారని కళాకారుల సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడైనా ఆదుకోవాలని, మరికొందరికి సంస్కృతిక సేనలోఉద్యోగం కల్పించాలని కోరారు.

# జునియర్ కళశాలలో పేర్వెల్ పార్టీ హంగామా వేడుక

**పలువురిని ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాట ..**

**పాల్గొన్న మెట్ పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు..**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉత్సాహంగా జరిగిన పేర్వెల్ డే సంబరాలు పలువురిని అలరించాయి. బుధవారం ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఇంటర్ విద్యాధికారి బి. నారాయణ, మెట్ పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు , సీఐ లక్ష్మీనారాయణ, ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్, కళాశాల ప్రిన్సిపాల్ ఏ సంజీవ్ లు పాల్గొన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాలకు విచ్చేసిన అతిథులంతా సన్మానించడం జరిగింది. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని ముందుకు సాగినట్లయితే విజయం మన సంతమవుతుందని మెట్ పల్లి డి ఎస్ పి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి .



## మహాశివరాత్రి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**అడిషనల్ కలెక్టర్ గౌతమి**

**గుడి చెరువు ప్రాంతం, ఆలయ ప్రాంగణములో పరిశీలన**



వేములవాడ, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమి ఆలయ అధికారులతో కలసి బుధవారం గుడి చెరువు పార్కింగ్ ప్లేస్ ఆలయ ప్రాంగణములో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు పరిశీలించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యము, పటిష్టమైన క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారి వెంట ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, ఎడ్ల శివ ఉన్నారు.

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ త్వరగా కోలుకోవాలి

**సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి**



జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) : ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ త్వరగా కోలుకుని ప్రజాసేవలో నిమగ్నం కావాలని జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి లలితమాత అమ్మవారిని వేడుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర లలితమత ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఆరోగ్యం కుదుటపడాలని కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సుహాసినిలు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ పూజారి పాలేపు అజయ్ శర్మ లక్ష్మణ్ కుమార్ గోత్ర నామాధులతో అర్చన చేశారు. ఈ సందర్భంగా ఎన్నం కిషన్ రెడ్డి మాట్లాడుతూఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఆరోగ్యంతో ఆసుపత్రి నుండి డిచార్జి అయి ఎప్పటిలాగే ప్రజాసేవలో నిమగ్నం కావాలని అఖంక్షించారు. అలాగే ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ధర్మపురి నియోజకవర్గం ప్రజల పక్షాన అమ్మవారిని వేడుకున్నానని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితమాత ఆలయ ఫౌండరీ చైర్మన్ చెల్లం స్వరూప, పెద్ది అశ్విని, వుటూరి కల్యాణి, సత్తయ్య, మహేందర్, శ్రీనాథ్, రాజేశం, మహేష్, అమర్, మహిళలు పాల్గొన్నారు.



## రాజన్న సేవలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

వేములవాడ, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్ష కులు అల్లి శంకర్, ప్రోటోకాల్ పరిరక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



వేములవాడ, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): వేములవాడ రాజన్న దత్తత ఆలయం నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. దర్శించుకునే ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. వారి వెంట ఆలయ ఇంచార్జి సీరిగిరి శ్రీరాములతో పాటుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన ఎస్సై విజయ్ ని అభినందించిన డిజిపి

**ఉత్తరప్రదేశ్- లక్నోలో గోల్డ్ మెడల్**
**హైదరాబాద్ డిజిపి కార్యలయం లో సన్మానం**
**హర్షం వ్యక్తం చేసిన సిరిసేడు గ్రామస్తులు..**



జమ్మికుంట,ఫిబ్రవరి21( ప్రజా జ్యోతి): హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఎస్సై విజయ్ ను ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా డిజిపి రవిగుప్తా ఘనంగా సత్కరించారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన దేశిని విజయ్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాయపర్తి స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయ్ ఈ నెల 12 నుండి 16 వరకు ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పోలీస్ బృందం తరపున పాల్గొన్నారు.. సైటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ ఫోటోగ్రఫీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలిచారు..ఈ సందర్భంగా హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో రాష్ట్ర పోలీస్ డిజిపి రవిగుప్తా, ఐపిఎస్ ఘనంగా సత్కరించారు...తెలంగాణ రాష్ట్రం నుండి బంగారు పతకం సాధించిన ఎస్సై విజయ్ ని సిరిసేడు గ్రామస్తులు అభినందించారు..

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లాలో గతంలో జగిత్యాల టౌన్, మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేరు వేరు సైబర్ క్రైమ్ నేరాల్లో బాధితులకు రూ.2,47,300/– రికవరీ చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నేరాల్లో మోసపోయామని గ్రహించిన బాధితులు వెంటనే 1930కి కాల్ చేసి పోలీస్ స్టేషన్ సంప్రదించగా కేసు నమోదు చేసి ఆ యొక్క కేసును సైబర్ టీంకు అప్పగించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన సైబర్ క్రైమ్ టీం అ యొక్క అమౌంట్ ని బ్యాంక్ లో హోల్డ్ చేసి బాధితులకు రికవరీ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్ళ వలలో పడి ఎవరైనా నగదును నష్టపోతే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 లేదా డయల్ 100 కు చేయవచ్చని లేదా (www.cybercrime.gov.in) వెబ్ సైట్ ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని తక్షణ ఫిర్యాదుతో పోగొట్టుకున్న నగదును తిరిగి పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదు అందిన తరువాత సంబంధిత పోలీసు అధికారులు త్వరితగతిన పరిశీలించి, ధృవీకరించి ఆ విషయాన్ని బ్యాంకులకు, ఏ వాలెట్ ద్వారా నగదును కోల్పోయారో ఆ యాజమాన్యానికి పంపి కోల్పోయిన నగదును నేరగాళ్లకు చెందకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరం చేదనలో కీలక పాత్ర వహించి బాధితులకు డబ్బులను రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ డీవి రంగారెడ్డి, ఎస్సై దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## శివసత్తుల పూనకాల మధ్య గద్దెకు చేరిన సారాలమ్మ



జమ్మికుంట, ఫిబ్రవరి21( ప్రజా జ్యోతి ): నాలుగు రోజుల సమ్మక్క సారక్క జాతర బుధవారం సారమ్మతల్లి గద్దెకు రావడంతో ప్రారంభమైయింది. దీంతో జాతర తొలిఘట్టం శ్రీకారం చుట్టుకున్నట్లైంది.. జాతరలో మొదటి రోజు లో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురం సమ్మక్క సారలమ్మ జాతరకి, వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ జాతరకి కోయ పూజారులు సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమను తీసుకొని ఊరేగింపుగా సారలమ్మ గద్దె వద్దకు డప్పు చప్పులు, డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల అంగరంగ వైభవంగా భక్తజనం కేరింతల మధ్య సారలమ్మ దేవతను ఊరేగింపుగా గద్దెకు తీసుకుని వచ్చారు.. కాకతీయ చక్రవర్తి సైన్యంతో పోరాడి వీరమరణం పొందిన సమ్మక్క కూతురైన సారలమ్మను ఎప్పుడు దర్శించుకుంటామా అని మేడారంలో ఎదురుచూస్తున్న లక్షలాదిమంది భక్తులకు ఆ తల్లి దర్శనం కావడంతో చెప్పలేని ఆనందం, సంతోషంతో పడిపడి దండాలు పెడుతూ, తమను చల్లంగా చూడాలితల్లి అంటూ గద్దెల ప్రాంగణానికి తమ మొక్కుబడులతో బారులు తీరిన జనంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది.. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ కమిటీ ధర్మకర్త యూప్ టివి అధినేత పాడి ఉదయానంద రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్,పట్టణ సీఐ రవి,తిరుపతి రావు గారు, లింగ రావు గారు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన టిపి సి సి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు

మల్లాపూర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండలంలోనిసిర్పూర్ గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు టిపిసి సి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవర్ధన్, మాజీ ఉపసర్పంచి రమేష్, రాజమల్లు యాదవ్, నరేష్ అశోక్ ముత్తన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్ గా అహ్మతుల్లా హుస్సేన్ ప్రమాణ స్వీకారం



**శుభాకాంక్షలు తెలిపైన కాంగ్రెస్ నాయకులు**

కరీంనగర్, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత అజ్మతుల్లా హుస్సేని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్ గా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్కె సిరాజ్ హుస్సేన్, నాంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ హాజరై, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, సరైన గౌరవం లభిస్తుందని, అజ్మతుల్లా హుస్సేన్ దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న సేవలను, నిర్వహించిన బాధ్యతలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర బోర్డు కమిటీ చైర్మన్ గా నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాజకీయాలలో రాణించాలనుకునే యువతకు కాంగ్రెస్ పార్టీ సరైన వేదిక అని అన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



కోనరావుపేట ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలో కొలువైన సమ్మక్క సారలమ్మల జాతర మహోత్సవంలో బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అమ్మవారు నియోజకవర్గంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నాయకులు మోతే గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**దేశం నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి**
**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**

గోదావరిఖని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.బుధవారం గోదావరిఖని బాలుర జూనియర్ కాలేజ్ లో కాలేజ్ ఫేర్ వెల్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని, జ్ఞానాన్ని చదువుతోపాటు జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల పాటు కాలేజీ అధ్యాపకులతో పాటు ప్రిన్సిపాల్ తో పాటు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



## ఓటరు నమోదుపై శిక్షణ



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 21: రామగుండం నియోజకవర్గంలోని డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీల ప్రిన్సిపల్స్, క్యాంపస్ అంబాసిడర్స్ లతో ఓటర్స్ నమోదులో భాగంగా ఫామ్ 6, 7 & 8 కి సంబంధించి నమోదు, మార్పులు చేర్పులు ప్రాసెసింగ్ లపై శిక్షణ నిర్వహించారు. ఇట్టి శిక్షణలో భాగంగా రామగుండం తహసిల్దార్ జి కుమారస్వామి, రామగుండం మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల రూరల్ మండల్ ఆర్ఎంపి పిఎంపి ల నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో బుధవారం రూరల్ మండలం ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఎలక్షన్ లో భాగంగా నాలుగోసారి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బుదరపు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కోలా మహేందర్, క్యాషియర్ మేనిని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రూరల్ ఆర్.ఎం.పి, పి.ఎం.పి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల రూరల్ మండల వైద్యులు అందరికి అందుబాటులో ఉంటు ఏ అవసరం ఉన్న మా కమిటీ సభ్యులు పూర్తిగా పేషెంట్స్ లకు సహకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభ్యులు కురుమ గంగాధర్, బోగ నాగభూషణం, శంకరయ్య, భూమరాజం, గంగాధర్, రాజారం, గోపి, గణేష్, మోహన్, నామ్, శంకర్, రవి, తిరుపతి, కమలాకర్, అబ్దుల్లా, రాజేష్, రాజు, లక్ష్మీనారాయణ, శంకర్, సంతోష్, ప్రశాంత్, మధు, తిరుమల చారి, కిష్టయ్య చారి, శశి, హుస్సేన్, సత్యం, మల్లేశం, రవి, సత్యనారాయణ, మహేష్, రామచంద్రం, వెంకటేష్, రూరల్ మండలంలోని ఆర్ఎంపి, పిఎంపీలు పాల్గొన్నారు.

## బోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం



మంథని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి తమ సత్తా చాటుతామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని జెపిఎల్ కన్వెన్షన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశములో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు పై విధంగా వ్యాఖ్యానించారు.

## సీజనల్ వ్యాధులపై సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

**విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరం**
**వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ**




జమ్మికుంట, ఫిబ్రవరి21( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కుడిసియ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు..అనంతరం డాక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల నివారణకు, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు..చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు తగిన సూచనలు తెలిపి అవసరం అయిన మందులు అందించారు...ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ హిమబిందు ,శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల సూపర్వైజర్ స్వరూప, ఆరోగ్య శాఖ సిబ్బంది మణెమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు ఆపి దళితుల జీవితాలలో మట్టి కొట్టింది కౌశిక్ రెడ్డినే

**దళితులు ఎవరు అధైర్య పడొద్దు**
**ప్రణవ్ బాబు సహకారంతో 15 రోజుల్లో రెండో విడత దళిత బంధు వస్తుంది**
**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్**




కరీంనగర్/హుజురాబాద్, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన దళిత బంధు రెండో విడత ఆపి దళితుల జీవితాల్లో మట్టి కొట్టింది ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నే అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో గెలవడం కోసం గెలవాలని ఉద్దేశంతోనే దళిత బంధు రెండో విడత ఆపాడని అన్నారు. కౌశిక్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే తన ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా గా రెండు సంవత్సరాలు ఉండి దళిత బంధు ఎందుకు పూర్తి చేయాలేదో దళితులకు చెప్పాలి అన్నారు. దళిత బంధు హుజురాబాద్ నియోజకవర్గంలో కమలాపూర్ మండలం పూర్తి చేసి హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాలు పూర్తి చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో కౌశిక్ రెడ్డి చెప్పాలి అన్నారు. రెండు సంవత్సరాలు తన బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎమ్మెల్సీ గా ఉండి ఏ ఒక్క దళిత కుటుంబానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, ఏ ఒక్కరికి కూడా మూడేకరాల భూమి ఇవ్వలేదన్నారు. ఈ హుజురాబాద్ నియోజకవర్గం నుండి తన ప్రభుత్వం లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్, బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణ మోహన్ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఇంత మంది నాయకులు ఉన్నప్పటికీ ఒక్క దళిత బంధు పథకానికి పూర్తి చేయలేని అసమర్థులుగా మిగిలారన్నారు. రెండో విడుత దళిత బంధు రాని వారు ఎవరు అధైర్య పడద్దని అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు దళిత బంధు రెండో విడత విషయంలో ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారని అన్నారు. 15 రోజుల్లో రెండో విడత దళిత బంధు ఇప్పించేలా ప్రణవ్ బాబు కృషి చేస్తున్నారని అన్నారు. జమ్మికుంటలో జరిగిన సంఘటనలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను బదనాం చేయడం సరి కాదన్నారు. ఎవరో ఒకరు పార్టీలో చేరి వారి వ్యక్తిగత విషయంలో గొడవపడితే అది మంత్రికి ఎలా ఆపాదిస్తారని ఆయన అన్నారు. అలాగే చూసుకుంటే కౌశిక్ రెడ్డి టాటూను వేసుకున్న ఒక వ్యక్తిపై కూడా ఇటీవలే కేసు అయిందని దానిని కూడా కౌశిక్ రెడ్డికి ఆపాదిస్తే కరెక్ట్ గా ఉంటుందా అర్థం చేసుకోవాలన్నారు. విలువలతో కూడిన రాజకీయం చేయాలి తప్పా ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడకూడదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత బంధు బాధితులు మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, రాధిక, సమ్మక్క స్రవంతి, కొంకటి శ్రీనివాస్, భాస్కర్, రమేష్, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడే బిడ్డకు తొలి బడి

**మాతృభాషను ప్రేమించినట్లయితే అమ్మను ప్రేమించినట్లే..**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి) : అమ్మ ఒడే శిశువుకు తొలిబడియని,అమ్మ మాటే మాతృభాషయని,అమ్మను ప్రేమించినట్లే మాతృభాషను కాపాడుకోవాలని– ప్రముఖ సంస్కృతాంధ్ర పద్యకవి, మల్లినాథ సూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, కవియాత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి, వ్యాఖ్యాత బి. వెంకట్ పేర్కొన్నారు. మల్లినాథసూరి కళాపీఠం, కవియాత్ర, నిర్మలభారతి, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యములో పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.మాతృభాషద్వారా అన్ని భాషలు సులభమవుతాయని అన్నారు.గ్రామాల్లో సైతం పిల్లలు మమ్మీ అంటున్నారని, ఈజిప్టులో చనిపోయినవారిని మమ్మీలుగా మార్చారని,మమ్మీ సంస్కృతిని విడనాడాలని అన్నారు.డాడీ అనే పదము కూడా డెడ్ లాంటిదేనని అన్నారు.నాన్న అన్న ఒక్క పదములో అమృతము దాగి ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరూ మాతృదేశాన్ని గౌరవించాలని అన్నారు.తేనెలొలుకు తియ్యనైన తెలుగుభాషలో అందరూ మాట్లాడాలని ప్రిన్సిపాల్ కే విద్యాసాగర్ అన్నారు. తెలుగుభాషా పండితులు– నిర్మల, మధునయ్య లు★ మాట్లాడుతూ –మమతలను పండించునదే మాతృభాషయని అన్నారు.కలకండవలె మాతృభాషను ఆస్వాదించాలని, ఎవరు మరువద్దని అన్నారు.



**తెలుగు,సంస్కృతం భాషలపై పోటీలు- బహుమతుల ప్రదానము**

'మాతృభాషమాధుర్యమ్,'సంస్కతసుధావైభవమ్' – అను అంశములపై పద్యపఠనం,వక్తృత్వం,వ్యాసరచన, గేయాలు , తెలుగు క్విజ్,మొదలగువాటిపై పోటీలను నిర్వహించి,ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.హిందీభాషా పండితులు కిషోర్, మహిపాల్,కృష్ణబాబు,సుధాకర్, రెడ్డి,ప్రశాంతి,సరిత, రాజ్యలక్ష్మి, హరిప్రసాద్, ప్రశాంత్ రాజశేఖర్, గణేశ్,మహేశ్ ,నాగరాజు,నీరజ, షణ్ముఖీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ లో అగ్నిప్రమాదం

**మంటలను ఆర్పి, భారీ నష్టం వాటిల్లకుండా కాపాడిన పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది**



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి– 21: పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ లో ఒక ఇంటికి అగ్ని ప్రమాదం సంభవించిందని, భారీ నష్టం వాటిల్లకుండా మంటలను పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది ఆర్పడం జరిగిందని పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో హనుమాన్ నగర్ లో గల ఒక గూన ఇంటికి ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదం సంభవించిందనే విషయం మంథని శ్రీనివాస్ ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి భారీ మంటలను అదుపు చేసి పక్కనే గల రెండు రూములకు ప్రమాదం సంభవించకుండా, భారీ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. సుమారు గంటపాటు శ్రమించి అగ్నిమాపక సిబ్బంది పూర్తిగా మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు, అగ్ని ప్రమాదం విస్తృతం కాకుండా నియంత్రించడం జరిగింది. అగ్ని ప్రమాదంలో సుమారు 4 లక్షల 50 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు ఆ ఇంటిలో అద్దెకు ఉంటున్న ధారవేణి రవి, దర్శనాల సంజీవ్ తెలిపారు. అగ్ని ప్రమాదంలో దారవేణి రవికి సంబంధించిన నిత్యావసర వస్తువులు, బంగారం, వెండి, గ్యాస్ సిలిండర్ సర్టిఫికెట్స్ బట్టలు కొంత నగదు, దర్శనాల సంజీవ్ కు సంబంధించిన టీవీ, బట్టలు, ఇతర వస్తువులు కాలిపోయి నష్టం వాటిల్లిందని తెలిపారు. పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది సమయానికి స్పందించి మంటలు విస్తరించకుండా అదుపు చేయడం ద్వారా దాదాపు ఆరు లక్షల రూపాయల నష్టం వాటిల్లకుండా కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది మహమ్మద్ సిరాజుద్దీన్, పి.చంద్రయ్య, కే.శ్రీనివాస్, పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పులకు ఎంపీగా అవకాశం కల్పించండి

**కలిసికట్టుగా గెలుపించుకుంటాం:కాంగ్రెస్ నాయకులు**

గోదావరిఖని, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అద్యక్షులు కొప్పుల శంకర్ కు అవకాశం కల్పించాలని ఆ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్,మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలలో స్థానికేతరులకు టికెట్ ఇస్తున్న అధిష్టానం ఈసారి మాత్రం స్థానికులకు ఇవ్వాలని కోరారు.శంకర్ 30ఏళ్ళ నుంచి పార్టీ లో వివిధ పదవులు చేపట్టారని,ఇప్పటి వరకు పార్టీకి సేవలు అందిస్తూ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని గుర్తు చేశారు. విద్యావంతుడైన శంకర్ కు ఎంపీ టికెట్ ఇవ్వాలని ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ చొరవ తీసుకొని టికెట్ ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ విషయంలో రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఐక్యంగా ఉన్నట్లు చెప్పారు విలేకరుల ఈ సమావేశంలో పార్టీ ,దాని అనుబంధ సంఘాల నాయకులు బొమ్మక రాజేష్,ముస్తఫా,సింహాచలం,నాయిని ఓదెలు, దాసరి విజయ్ ,గడ్డం శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

